4. కణం, కణజాలం

కణవిభజన-సమవిభజన, క్షయకరణ విభజన

1. పిండం లేదా జైగోట్ నుంచి ఏర్పడే కణాంగాలు?

జ. 1. శాఖీయ కణాలు 2. లైంగిక కణాలు

2. శాఖీయ కణాల్లో జరిగే విభజన?

జ. సమవిభజన

3. ప్రత్యుత్పత్తి కణాల్లో జరిగే విభజన?

జ. సమవిభజన

4. మౌళికంగా సమవిభజనకు, క్షయకరణ విభజనకు తేడా?

జ. పిల్ల కణాల్లోని క్రోమోజోముల సంఖ్యలో తేడా ఉంటుంది

5. ఏ విభజన వల్ల తల్లి కణంలోను, పిల్ల కణంలోను క్రోమోజోముల సంఖ్య సమానంగా ఉంటుంది?

జ. సమవిభజన

6. ఏ విభజన వల్ల పిల్ల కణంలో, తల్లి కణంలో క్రోమోసోముల సంఖ్యకు సరిగ్గా సగం ఉంటుంది?

జ. క్షయకరణ విభజన

సమ విభజన

7. శారీరక లేదా శాఖీయ విభజన అని దేనినంటారు?

జ. సమవిభజన

8. మొక్కలు, జంతువుల్లో, అవయవ పెరుగుదల దేని వల్ల జరుగుతుంది?

జ. సమవిభజన

9. సమవిభజనకు ముందు జరిగే ముఖ్యమైన మార్పు ?

జ. క్రోమోజోముల సంఖ్య రెట్టింపు అవటం

10. జన్యు సమాచారాన్ని జనకతరం నుంచి పిల్ల తరానికి అందజేసే జన్యువులు ఎక్కడ ఉంటాయి?

జ. క్రోమోజోముల మీద

11. కణవిభజన జరిగే ముందు, విభజన చెందని, విరామంలో ఉండే కణాల దశను ఏమంటారు?

జ. అంతర దశ

12. క్రోమోజోములు పలుచని, వదులైన తంతుజాలంగా మారడాన్ని ఏమంటారు?

జ. క్రొమోటిన్ వల

13. కణంలో వచ్చే మార్పులను బట్టి సమవిభజన ఎన్ని దశలుగా విభజించారు?

జ. 5. అవి 1. ప్రథమదశ 2. మధ్యదశ 3. చలన దశ 4. అంత్యదశ 5. కణద్రవ్య విభజన

14. కణ విభజనలోని ఏ దశలో క్రోమోజోముల ఆకారం, సంఖ్య నిశ్చితంగా ఉంటాయి?

జ. ప్రథమదశ

15. కణవిభజనలో మొదటిదశ?

జ. ప్రథమదశ

16. క్రోమోజోమ్లుల్లో ఉండే క్రొమాటిడ్లు దేనికి అతుక్కొని ఉంటాయి?

జ. సెంట్రోమియర్ వద్ద

17. ఏ దశలో కేంద్రకాంశం, కేంద్రకత్వచం, ఇతర కణాంగాలు అదృశ్యమవుతాయి?

జ. ప్రథమదశ

18. సెంట్రియోల్ నుంచి ఏర్పడే సన్నని దారం వంటి నిర్మాణాలనేమంటారు?

జ. కండె తంతువులు

19. కండె తంతువులతో కూడిన సెంట్రియోల్ను ఏమంటారు?

జ. ఆస్టర్

20. కణవిభజనలోని ఏ దశలో వృక్ష కణాల్లో, సెంట్రియోల్ ప్రత్యక్షమవుతుంది?

జ. ప్రథమదశ

21. క్రోమోజోములు కణం మధ్యకు వచ్చి ఏర్పడే ఫలకం?

జ. మధ్య ఫలకం

22. కణవిభజనలోని ఏ దశలో క్రోమోజోములు మధ్య ఫలకాన్ని ఏర్పరుస్తాయి?

జ. మధ్యదశ

23. కణ విభజనలోని ఏ దశలో క్రోమోసోములు ధృవాలవైపు జరుగుతాయి?

జ. చలనదశ

24. కణవిభజనలోని ఏ దశలో క్రోమోజోముల చలనం ఆగిపోతుంది?

జ. అంత్యదశ

25. కణవిభజనలోని ఏ దశలో కేంద్రకత్వచం, కేంద్రకాంశం, ఇతర కేంద్రక నిర్మాణాలు ఏర్పడుతాయి?

జ. అంత్యదశ

26. కండె తంతువులు అదృశ్యమయ్యే దశ?

జ. అంత్యదశ

27. ప్రథమదశ, మధ్యదశ, చలనదశ, అంత్యదశలను కలిపి ఏమంటారు?

జ. కేంద్రక విభజన లేదా కారియో కైనసిన్

28. కేవలం జీవ పదార్థం మాత్రమే విభజన చెందే దశనేమంటారు?

జ. కణద్రవ్య విభజన లేదా సైటోకైనసిన్

29. ఏ దశలో కణం రెండుగా విభజన చెందుతుంది?

జ. కణద్రవ్య విభజన

30. కేరియోకైనసిన్ విభజన దేనిలో జరుగుతుంది?

జ. కేంద్రకంలో

క్షయకరణ విభజన

31. క్రోమోజోములన్ని ఒకే జట్టుగా ఉన్న కణాలనేమంటారు?

జ. ఏక స్థితిక కణాలు, ఉదా।। సంయోగ బీజాలు

32. రెండు జట్ల క్రోమోజోములు ఉన్న కణాన్ని ఏమంటారు?

జ. ద్వయస్థితిక కణం ఉదా।। సంయుక్త బీజం, శారీరక కణాలు

33. క్షయకరణ విభజనలో కేంద్రక విభజన, కణద్రవ్య విభజన ఎన్నిసార్లు జరుగుతుంది?

జ. రెండుసార్లు

34. క్షయకరణ విభజన-1 లో ఓ ద్వయస్థితిక కణం నుంచి ఏర్పడే ఏకస్థితిక కణాల సంఖ్య?

జ. రెండు

35. క్షయకరణ విభజనలో రెండు ఏక స్థితిక కణాల నుంచి ఏర్పడే కణాల సంఖ్య?

జ. 4 (ఏకస్థితిక కణాలు)

36. ప్రథమదశ-1 లో ఉపదశలు ?

జ. 5

1. లెప్టోటిన్ 2. జైగోటిన్ 3. పాఖిటిన్ 4. క్రిప్టోటిన్ 5) డయాకైనెసిన్

37. ఏ విభజనలో క్రోమోజోముల వినిమయం జరుగుతుంది?

జ. క్షయకరణ విభజన-1

38. క్షయకరణ విభజన అనంతరం ఏర్పడే పిల్ల కణాల సంఖ్య ?

జ. 4

39. క్షయకరణ విభజన ఫలితంగా ఏర్పడే పిల్ల కణాలు కనిపించే స్థితి ?

జ. ఏకస్థితికం

40. క్షయకరణ విభజనలో వినిమయం ఏ దశలో జరుగుతుంది?

జ. ప్రథమదశ-1

41. క్షయకరణ విభజనలో, కేంద్రకం ఎన్నిసార్లు విభజన చెందుతుంది?

జ. 2

42. సమవిభజనలో కేంద్రకం ఎన్నిసార్లు విభజన చెందుతుంది?

జ. 1

43. ఒకే జాతిలోని రెండు జీవుల మధ్య జన్యుమార్పిడి ఏ ప్రక్రియ ద్వారా సాధ్యం?

జ. వినిమయ ప్రక్రియ

44. ఏ విభజన వల్ల జీవుల ప్రత్యుత్పత్తి, జీవుల ఉత్పత్తి జరుగుతుంది?

జ. క్షయకరణ విభజన ద్వారా

45. గాయాలు మానడానికి తోడ్పడే విభజన?

జ. సమవిభజన

46. క్రోమోజోముల సంఖ్య ద్వయస్థితి(2n) దాటితే దానినేమంటారు?

జ. బహుస్థితికం

47. బహుస్థితికం వేటిలో చూడవచ్చు?

జ. మొక్కలు

48. జీవుల పరిణామంలో ముఖ్యపాత్ర వహించేది

జ. జన్యుమార్పిడి

49. పెరుగుదలకే గాక జీవి వివిధ భాగాలు ఒకే పరిమాణంలో ఉండడానికి తోడ్పడే కణవిభజన?

జ. సమవిభజన

50. కణవిభజన నిర్విరామంగా జరిగినపుడు ఏర్పడే కణాల రాశిని ఏమంటారు?

జ. వ్రణం లేదా గడ్డ

51. వ్రణం ఏర్పరచిన కణాల చుట్టూ ఉండే కణజాలం?

జ. సంధాయక కణజాలం

52. ఇతర కణాలకు పాకకుండా హాని కలుగచేయని గడ్డలు?

జ. బినైన్ గడ్డలు(Benign Tumours)

53. ఇతర భాగాలకు పాకి హాని కలుగచేసే వ్రణాలేమంటారు?

జ. మాలిగ్నెంట్ వ్రణం

54. క్యాన్సర్ వ్యాధి ఉపకళా(ఎపిథీలియల్) కణాల్లో ఏర్పడితే దానిని ఏమంటారు?

జ. కార్సినోమా

55. కార్సినోమాకు గురయ్యే కణజాలం?

జ. ఊపిరితిత్తులు, రొమ్ము, క్లోమగ్రంథి, జీర్ణాశయం

56. కండరం, శోషరస గ్రంథులకు సంభవించే క్యాన్సర్?

జ. సార్కోమా

57. తెల్ల రక్తకణాల్లో వచ్చే కాన్సర్ ?

జ. లుకేమియా

58. కాన్సర్ వ్యాధి రావడానికి ముఖ్య కారణం?

జ. డిఎన్ఎ మార్పు

59. డిఎన్ఎలో వచ్చే అకస్మిక మార్పులనేమంటారు?

జ. ఉత్పరివర్తనం

60. కాన్సర్ వ్యాధికి కారణమైన కారకాలనేమంటారు?

జ. కార్సినోజెనిక్ ఏంజెంట్లు

61. కార్సినో జెనిక్ ఏజెంట్లు అంటే?

జ. 1. భౌతిక కారకాలు 2. రసాయన కారకాలు 3. జీవ కారకాలు

62. భౌతిక సంబంధ కార్సినోజెంట్స్ ?

జ. అల్ట్రావయోలెట్ రేస్, రేడియోధార్మిక కిరణాలు, ఎక్స్‌రేస్

63. రసాయన సంబంధ కార్సినోజెంట్స్?

జ. పొగాకు, మసి, ఎఫ్లాటాక్సిన్, ఆస్బెస్టాస్, డీడీటీ, అభిరంజకాలు

64. జీవ సంబంధ కార్సినోజెంట్స్?

జ. వైరస్‌లు

65. స్త్రీలలో వచ్చే ముఖ్యమైన కాన్సర్ ?

జ. గర్భాశయం, రొమ్ము కాన్సర్‌లు

66. పురుషుల్లో వచ్చే ముఖ్యమైన కాన్సర్?

జ. ఊపిరితిత్తుల కాన్సర్

67. మొక్కల్లో పొడవయ్యే భాగాల్లో ఉండే కణజాలం?

జ. విభాజ్య కణజాలం

68. వృద్ధి వలయాలు ఏ మొక్కల్లో ఉంటాయి?

జ. ఉష్ణమండల వృక్షాలు

69. సంయుక్త బీజం ఎన్ని పొరలుగా విబేధనం చెందుతుంది?

జ. 3. 1) బాహ్యత్వచం

2) మధ్యత్వచం

4) అంతస్త త్వచం

70. బాహ్యత్వచం నుంచి ఏర్పడే అవయవాలు?

జ. చర్మం, మెదడు వెన్నుపాము, నాడీ

71. మధ్యత్వచం నుంచి ఏర్పడే అవయవాలు?

జ. కండరాలు, మూత్రపిండాలు, గుండె, రక్తనాళాలు

72. అంతస్త్వచం నుంచి ఏర్పడే అవయవాలు?

జ. జీర్ణవ్యవస్థ, శ్వాసవ్యవస్థ

73. మొక్కల్లో ఓ కణజాలం నుంచి కణాన్ని వెలికితీసి అనుకూల పరిస్థితుల్లో వర్ధనం చేసి కొత్త మొక్కను పొందడాన్ని ఏమంటారు?

జ. టోటిపొటెన్సీ